TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-143 | పేజీలు:-4 | మంగళవారం 05- 05 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## హర్మూజ్ జలసంధిలో 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'

**అమెరికా భారీ ఆపరేషన్**

- ★ చిక్కుకున్న విదేశీ నౌకలను సురక్షితంగా బయటకు తీసుకురావడమే లక్ష్యం
- ★ ఇది మానవతా చర్య అని, అడ్డుకుంటే తీవ్రంగా స్పందిస్తామని ట్రంప్ హెచ్చరిక
- ★ ఇరాన్‌తో సానుకూల చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్
- ★ అమెరికా చర్య కాల్పుల విరమణ ఉల్లంఘనేనని ఇరాన్ స్పష్టీకరణ



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న విదేశీ వాణిజ్య నౌకలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' పేరుతో ప్రత్యేక ఆపరేషన్ చేపడుతున్నట్లు వెల్లడించారు. సోమవారం ఉదయం ఈ ఆపరేషన్ ప్రారంభమవుతుందని తెలిపారు. - మిగతా 2 లో

## తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం నలుగురి దుర్మరణం

- ▶▶ ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొట్టిన అంబులెన్స్
- ▶▶ రోగి సహా పశ్చిమ బెంగాల్‌కు చెందిన నలుగురి మృతి



తిరుపతి జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు వద్ద పుత్తలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఓ అంబులెన్స్ వేగంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో అంబులెన్స్ లో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో - మిగతా 2 లో

## తమిళనాడులో విజయ్ గెలుపుపై స్పందించిన కవిత



- ★ రాజకీయ చరిత్రను తిరగరాసేందుకు కొత్త శక్తులు అవసరమన్న కవిత
- ★ ఈ విషయాన్ని తమిళ ప్రజలు నిరూపించారన్న కవిత
- ★ ఈ దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపించారని వ్యాఖ్య

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవిత - మిగతా 2 లో

## అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

**ఆ పార్టీ పనైపోయిందన్న బండి సంజయ్**



- ❖ కాంగ్రెస్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదన్న బండి సంజయ్
- ❖ దేశ రాజకీయ ముఖచిత్రం నుంచి ఆ పార్టీ కనుమరుగవుతోందన్న బండి సంజయ్
- ❖ కీలక బిల్లులను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్య

కాంగ్రెస్ పార్టీ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ - మిగతా 2 లో

## నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

- ▶▶ ఉద్యోగుల బకాయిలు, నీటి ప్రాజెక్టులపై ప్రధాన చర్చ
- ▶▶ నేడు మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి
- ▶▶ అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ మీటింగ్ జరగనుంది.
- ▶▶ ఆదాయ వనరుల పెంపు, ఆర్టీసీ విలీనం, తుమ్మిడిహెట్టి బ్యారేజ్, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు వంటి కీలక అంశాలపై..
- ▶▶ ఈ సమావేశంలో చర్చ జరగనుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే..


2లో

సూర్యుడి నక్షత్ర సంచారం.. ఈ 4 రాశుల వారికి ఇక పండగే.. భారీగా డబ్బు, అదృష్టం మీ సొంతం! నేడు

తెలంగాణ కేబినెట్ భేటీ.. ఉద్యోగుల బకాయిలు, నీటి ప్రాజెక్టులపై ప్రధాన చర్చ ఈరోజు మధ్యాహ్నం

## మాతో కలవండి

**అధికారం మేము ఇస్తాం: కాంగ్రెస్‌కు విజయ్ తండ్రి ఆఫర్**





- ➤ తమిళనాడు అసెంబ్లీ ట్రెండ్స్‌లో విజయ్ పార్టీ టీవీకే 110 స్థానాల్లో ఆధిక్యం
- ➤ విజయ్ పార్టీతో పొత్తు పెట్టుకోవాలంటూ కాంగ్రెస్‌కు ఆయన తండ్రి ఎస్ఏ చంద్రశేఖర్ పిలుపు
- ➤ అధికారం లేకపోవడం వల్లే కాంగ్రెస్ బలహీనపడిందని.. ఆ శక్తిని విజయ్ ఇస్తారని వ్యాఖ్య
- ➤ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి కాబోతున్నారని చంద్రశేఖర్ ధీమా
- ➤ టీవీకే దూకుడు, చంద్రశేఖర్ వ్యాఖ్యలతో తమిళ రాజకీయాల్లో మొదలైన కొత్త చర్చ

తమిళనాడు రాజకీయ ముఖచిత్రం అనూహ్యంగా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల ట్రెండ్స్‌లో - మిగతా 2 లో

# ఐదు రాష్ట్రాల కౌంటింగ్ వేళ

- ▶▶ మోదీ ట్వీట్‌పై రాజకీయ వర్గాల్లో చర్చ
- ▶▶ ఐదు రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్ వేళ ప్రధాని మోదీ ట్వీట్
- ▶▶ నైపుణ్యం, కృషి, కరుణ విలువలపై ఆసక్తికర వ్యాఖ్యలు
- ▶▶ సోషల్ మీడియాలో పోస్ట్‌పై మొదలైన విస్తృత చర్చ
- ▶▶ రాజకీయ సంకేతమంటూ విశ్లేషకుల భిన్నాభిప్రాయాలు


2లో

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల లెక్కింపు ఉత్కంఠగా సాగుతున్న సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా చేసిన ఓ పోస్ట్ రాజకీయ వర్గాల్లో ఆసక్తి

## విజయ్ పార్టీ అభ్యర్థి కంటే వెనుకబడిన ముఖ్యమంత్రి స్టాలిన్



12 రౌండ్లు ముగిసేసరికి 8వేల పైచిలుకు మెజార్టీతో టీవీకే పార్టీ అభ్యర్థి టీవీకే అభ్యర్థికి 49,099 ఓట్లు, స్టాలిన్‌కు 41,051 ఓట్లు గట్టి పట్టున్న కొళత్తూరు స్థానంలో వెనుకబడిన ముఖ్యమంత్రితమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే పార్టీ అధినేత ఎంకే స్టాలిన్ వెనుకంజలో ఉన్నారు. ఆయన కొళత్తూరు అసెంబ్లీ - మిగతా 2 లో

## మేం ఊహించిన దానికంటే మెరుగైన ఫలితాలు వస్తున్నాయి

**కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఆధిక్యత**



ఫలితాలపై సంతోషం వ్యక్తం చేసిన శశి థరూర్ సీఎం అభ్యర్థిపై పార్టీ హైకమాండ్ నిర్ణయం - మిగతా 2 లో

## విజయ్‌కి అభినందనలు

**దీదీకి సానుభూతి: ఎన్నికల ఫలితాలపై జగన్**



- ❄ తమిళనాడు ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఏపీ మాజీ సీఎం జగన్
- ❄ నటుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపిన జగన్
- ❄ తొలి ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా నిలవడం గొప్ప విషయమని ప్రశంస
- ❄ బెంగాల్ ఫలితాల నేపథ్యంలో దీదీకి సానుభూతి ప్రకటించిన జగన్

దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ముఖ్యంగా తమిళనాడులో నటుడు - మిగతా 2 లో

# ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్

**సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

- ▶▶ ఏపీ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్లుగా నిలపాలన్న సీఎం చంద్రబాబు
- ▶▶ పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ తప్పనిసరి
- ▶▶ రవాణా వ్యయం తగ్గింపు అత్యంత కీలకమని స్పష్టీకరణ
- ▶▶ పరిశ్రమలు, మౌలిక వసతులు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి
- ▶▶ ప్రతి జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్క్.. యువతకు ఉపాధి కల్పన

ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే స్థానిక ఉత్పత్తులను ప్రపంచ స్థాయి బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, వాటికి ప్రపంచ మార్కెట్ కల్పించేందుకు అవసరమైన పటిష్ఠమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని అధికారులను



2లో

ఆదేశించారు. సోమవారం ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో'ప్రొడక్ట్ పర్ఫెక్షన్ క్లస్టర్ల'ఏర్పాటుపై - మిగతా 2 లో

## కంగ్రాచ్యులేషన్స్ విజయ్: ఏపీ మంత్రి నారా లోకేశ్



- ❖ తమిళనాడు ఎన్నికల్లో విజయం దిశగా టీవీకే
- ❖ నటుడు విజయ్‌కు అభినందనలు తెలిపిన నారా లోకేశ్
- ❖ విజయ్ ఎన్నికల అరంగేట్రం అద్భుతమని ప్రశంస
- ❖ ప్రజల అంచనాలకు అనుగుణంగా బాధ్యతతో పనిచేయాలని ఆకాంక్ష

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం దిశగా దూసుకుపోతూ, రాజకీయ అరంగేట్రంలో

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 05- 05 - 2026

## తమిళనాడులో విజయ్ గెలుపుపై స్పందించిన కవిత

మొదటిపేజీ తరువాయి – స్పందించారు. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి కొత్త రాజకీయ శక్తులు అవసరమని తమిళ ప్రజలు నిరూపించారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఉన్న వాళ్లతో విసిగిపోయాం. అధికార దాహార్తులతో వేసారిపోయాం. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి 'కొత్త రాజకీయ శక్తులు' అవసరమని దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపారు" అని ట్వీట్ చేశారు. కవిత కూడా పది రోజుల క్రితం తన కొత్త పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ శక్తుల అవసరాన్ని ప్రజలు గుర్తించారని అభిప్రాయపడ్డారు. సాయంత్రం 4.30 గంటల సమయానికి టీవీకే పార్టీ 24 స్థానాల్లో నెగ్గి, 82 చోట్ల ఆధిక్యంలో ఉంది. అధికార డీఎంకే 13 స్థానాల్లో నెగ్గి, 58 సీట్లలో ముందంజలో ఉంది. అన్నాడీఎంకే 10 సీట్లు గెలుచుకుని, 46 స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది.

## విజయ్ పార్టీ అభ్యర్థి కంటే వెనుకబడిన ముఖ్యమంత్రి స్టాలిన్

మొదటిపేజీ తరువాయి – నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఇక్కడి నుంచి విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ నుంచి వీఎస్ బాలు బరిలోకి దిగారు. 12 రౌండ్లు ముగిసేసరికి టీవీకే అభ్యర్థికి 49,099 ఓట్లు రాగా, స్టాలిన్‌కు 41,051 వచ్చాయి. టీవీకే పార్టీ అభ్యర్థి 8 వేల పైచిలుకు మెజార్టీతో ఉన్నారు. అన్నాడీఎంకే అభ్యర్థికి కేవలం 12,259 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కొళత్తూరు నియోజకవర్గంలో మొదటి నుంచి డీఎంకేకు మంచి పట్టు ఉంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొళత్తూర్ నుంచి పోటీ చేసిన స్టాలిన్... సమీప అన్నాడీఎంకే అభ్యర్థిపై 48,919 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దాదాపు 66.5 శాతం ఓట్లు స్టాలిన్‌కు వచ్చాయి. 2016లో స్టాలిన్ 68,456 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. స్టాలిన్‌కు, డీఎంకేకు గట్టి పట్టు ఉన్న కొళత్తూరులో ఇప్పుడు వీఎస్ బాలు స్టాలిన్ కంటే ముందున్నారు.

## విజయ్‌కి అభినందనలు

మొదటిపేజీ తరువాయి – దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే సంచలన ప్రదర్శన చేయడంపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు జగన్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "నా ప్రియ సోదరుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు. రాజకీయాల్లోకి వచ్చి, తొలిసారి పోటీ చేసిన ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా అవతరించడం నిజంగా గొప్ప విషయం. ప్రజాసేవలో మీరు ప్రారంభించిన ఈ కొత్త అధ్యాయంలో మీకు మరింత శక్తి, విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను. దేవుడు మీకు తోడుగా ఉండాలి" అని జగన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అదే సమయంలో, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల సరళిని ఉద్దేశిస్తూ అక్కడి పరిణామాలపై కూడా జగన్ స్పందించారు. "దీదీకి నా సానుభూతి తెలియజేస్తున్నాను. గెలుపు బాటలో ఉన్న బీజేపీకి, ఇతరులకు అభినందనలు" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తాజా సమాచారం ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 22 స్థానాల్లో గెలిచి 175 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, తమిళనాడులో విజయ్ పార్టీ 19 స్థానాల్లో నెగ్గి, మరో 88 స్థానాల్లో ముందుంజలో ఉంది. మొత్తమ్మీద విజయ్ పార్టీ తమిళనాడులో ప్రభంజనం సృష్టిస్తోంది.

## అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

మొదటిపేజీ తరువాయి – అన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందించారు. కీలక రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకునే దిశగా కొనసాగుతోంది. ట్రెండ్స్ చూస్తుంటే అసోంను కమలం పార్టీ తిరిగి నిలబెట్టుకునేలా ఉంది. తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమిని విజయ్ పార్టీ చిత్తు చేసిందనే చెప్పవచ్చు. కేరళలో మాత్రమే కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ ఫలితాలపై సంజయ్ స్పందిస్తూ, ఐదు రాష్ట్రాల్లో వెలువడుతున్న ఫలితాలు దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశాయని అభిప్రాయపడ్డారు. ఆ పార్టీ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదని వ్యాఖ్యానించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని పూర్తిగా తిరస్కరించినట్లు చెప్పారు. దేశ రాజకీయ ముఖ చిత్రం నుంచి ఆ పార్టీ కనుమరుగవుతోందని ఎద్దేవా చేశారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన వంటి చారిత్రాత్మక బిల్లులను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని, అందుకే కాంగ్రెస్ కూటమి పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. అభివృద్ధికి అడ్డుపడితే ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని పరిపూర్ణ నాయకుడిగా వారి పార్టీ వారే గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ కారణంగా కాంగ్రెస్ పాతాళానికి పడిపోవడం ఖాయమని అన్నారు.

## కంగ్రాచ్యులేషన్స్ విజయ్: ఏపీ మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి – సత్తా చాటిన నటుడు విజయ్‌కు ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ ఎన్నికల ప్రస్థానం అద్భుతంగా మొదలైందని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, "తమిళనాడులో విజయ్ పార్టీ (టీవీకే) నమోదు చేస్తున్న అద్భుతమైన ఎన్నికల విజయాల పట్ల నా అభినందనలు. ఈ ఫలితాలు రాష్ట్ర ప్రజల మారుతున్న ఆకాంక్షలకు అద్దం పడుతున్నాయి. విజయ్ ఘనత తమిళనాడు రాజకీయ యవనికపై ఒక కొత్త కోణాన్ని ఆవిష్కరించింది" అని పేర్కొన్నారు. ప్రజా జీవితంలోకి అడుగుపెడుతున్న విజయ్‌కు శుభం కలగాలని లోకేశ్ ఆకాంక్షించారు. "ప్రజల అంచనాలను అందుకుంటూ, బాధ్యతతో, అంకితభావంతో విజయ్ పనిచేస్తారని ఆశిస్తున్నాను" అని లోకేశ్ తన సందేశంలో వివరించారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.

## మేం ఊహించిన దానికంటే మెరుగైన ఫలితాలు వస్తున్నాయి

మొదటిపేజీ తరువాయి – తీసుకుంటుందని వెల్లడి కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. మొత్తం 140 స్థానాలకు గాను యూడీఎఫ్ ఏకంగా 99 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతూ మ్యాజిక్ ఫిగర్ 71ని సునాయాసంగా దాటేసింది. ఈ విజయంతో కేరళలో ప్రతి ఐదేళ్లకోసారి అధికారం మారే సంప్రదాయం మళ్లీ మొదలైనట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన సొంత నియోజకవర్గమైన ధర్మదంలో కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ రషీద్ చేతిలో వెనుకంజలో ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పినరయి విజయన్‌తో పాటు పలువురు మంత్రులు కూడా వెనుకంజలో ఉండటం ఎల్డీఎఫ్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సంతోషం వ్యక్తం చేస్తూ.. కేరళ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, తాము ఊహించిన దానికంటే మెరుగైన ఫలితాలు వస్తున్నాయని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై క్లారిటీ ఇస్తూ.. తమ వద్ద సమర్థులైన నేతలు చాలా మంది ఉన్నారని, ఫలితాల అనంతరం ఎమ్మెల్యేలతో చర్చించి హైకమాండ్ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మరోవైపు ఎల్డీఎఫ్ కేవలం 40 స్థానాలకే పరిమితం కాగా, ఎన్డీయే ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. కేరళ ఓటర్ల తీర్పుతో యూడీఎఫ్ శ్రేణుల్లో పండగ వాతావరణం నెలకొంది.

## ఐదు రాష్ట్రాల కౌంటింగ్ వేళ..



మొదటిపేజీ తరువాయి – రేపుతోంది. నైపుణ్యం, కృషి, కరుణ వంటి మానవ విలువల ప్రాధాన్యాన్ని వివరిస్తూ ఆయన చేసిన ఈ ట్వీట్‌పై భిన్నమైన వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. "నైపుణ్యం, శ్రద్ధ, కరుణ అనేవి మన జీవితంలోని అద్భుతమైన శక్తులు. వాటితో మనం ప్రతి సవాలును అధిగమించడమే కాకుండా, మన లక్ష్యాలను కూడా సాధించగలం" అని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. "సమర్థునికి భారం ఏముంటుంది? శ్రమించేవారికి దూరం అనేది ఉంటుందా? బాగా చదువుకున్నవారికి అపరిచిత ప్రదేశం అంటూ ఏదీ ఉండదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న కీలక తరుణంలో ప్రధాని ఈ విధమైన తాత్విక సందేశం ఇవ్వడంపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది. ఇది కేవలం స్ఫూర్తిదాయక సందేశమని కొందరు అంటుండగా, మరికొందరు దీని వెనుక రాజకీయ సంకేతాలు ఉన్నాయని విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ మూడు రాష్ట్రాల్లో ఆధిక్యంలో దూసుకెళ్తున్న నేపథ్యంలో, పార్టీ కార్యకర్తల కృషిని (శ్రద్ధ) ఉద్దేశించే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మాతో కలవండి..

మొదటిపేజీ తరువాయి – నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ సంచలన ప్రదర్శన కనబరుస్తుండటంతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. మొత్తం 234 స్థానాలకు గాను టీవీకే ఏకంగా 110 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్న తరుణంలో విజయ్ తండ్రి, ప్రముఖ దర్శకుడు ఎస్ఏ చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలు పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తమ పార్టీతో పొత్తు పెట్టుకోవాలని ఆయన ఏకంగా కాంగ్రెస్ పార్టీకి బహిరంగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్‌కు గొప్ప చరిత్ర, సంప్రదాయం ఉన్నాయి. అలాంటి పార్టీ ఇప్పుడు ఎందుకు బలహీనపడుతోంది? అధికారంలో లేకపోవడమే దానికి కారణం. వేరే పార్టీలకు మద్దతిస్తూ వారు తమ ఉనికిని కోల్పోతున్నారు. వారికి కావలసిన ఆ అధికారాన్ని మేం ఇస్తాం. మేం కాదు, విజయ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ శక్తిని పొందితే కాంగ్రెస్ తన చరిత్రను నిలబెట్టుకోవచ్చు. వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన సూచించారు. చంద్రశేఖర్ వ్యాఖ్యలతో టీవీకే పార్టీ, భవిష్యత్ తమిళ రాజకీయాల్లో కింగ్ మేకర్‌గా కాకుండా కింగ్‌గానే నిలవాలని చూస్తోందన్న విశ్లేషణలు మొదలయ్యాయి.

**విజయ్ సీఎం కాబోతున్నారు**

విజయ్ రాజకీయ ప్రవేశంపై మాట్లాడుతూ.. ఇది ఆషామాషీగా తీసుకున్న నిర్ణయం కాదని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. "గత 30 ఏళ్లుగా సమాజం కోసం, తమిళ ప్రజల కోసం ఏదైనా చేయాలని విజయ్ మదిలో ఆలోచన ఉండేది. ఆ ఆలోచనలను నెమ్మదిగా అభివృద్ధి చేసుకున్నాడు. ఈ రోజు అతను తమిళనాడు ముఖ్యమంత్రి కాబోతున్నాడు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విజయ్ ప్రజలతో పెనవేసుకున్న బంధాన్ని కూడా ఆయన వివరించారు. "తమిళ ప్రజలు అతడిని కేవలం నాయకుడిగానే కాకుండా,

తమ సొంత బిడ్డగా, సోదరుడిగా భావిస్తున్నారు. ప్రతీ మహిళ అతడిని కొడుకులా చూస్తుంది. యువత అన్నగా పిలుస్తుంది. వృద్ధులు మనవడిగా భావిస్తారు. ప్రజలతో విజయ్ అటువంటి బలమైన సంబంధాన్ని ఏర్పరచుకున్నాడు" అని తెలిపారు. టీవీకే ఊహించని ప్రదర్శన, చంద్రశేఖర్ వ్యూహాత్మక పిలుపుతో తమిళనాట ఎన్నికల తర్వాతి రాజకీయాలు అత్యంత ఆసక్తికరంగా మారాయి.

## ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్

మొదటిపేజీ తరువాయి – ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఈ క్లస్టర్లు చోదకశక్తులుగా మారాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లకు సమగ్రమైన లాజిస్టిక్స్ కనెక్టివిటీని అందించడం అత్యంత కీలకమని సీఎం నొక్కిచెప్పారు. ఉత్పత్తుల తయారీ కేంద్రాలకు రోడ్డు, రైలు, పోర్టు మార్గాలను అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రవాణా వ్యయం తగ్గితేనే ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్‌లో పోటీతత్వం పెరుగుతుందని, అంతిమంగా పరిశ్రమలకు, రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. ఈ క్లస్టర్లకు నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచించారు. సమీక్షలో భాగంగా విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) పథకం కింద చేపట్టనున్న పారిశ్రామిక, కెమికల్ పార్కుల అభివృద్ధిపై సీఎం అధికారులతో చర్చించారు. 2026-27 నాటికి ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్, ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌తో పాటు 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై ప్రణాళికలను పరిశీలించారు. పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు, రైతులకు కూడా అందాలని సీఎం ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను భాగస్వామ్యం చేయడం ద్వారా రైతులు పండించిన పంటలకు మంచి ధర లభించేలా చూడాలన్నారు. 'పరిశ్రమలు-మౌలిక సదుపాయాలు-పర్యాటకం' అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. ప్రతి జిల్లాలో ఒక మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు వాటికి అనుబంధంగా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించి, ఏపీని అగ్రస్థానంలో నిలపాలని దిశానిర్దేశం చేశారు.

ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాభివృద్ధి జరగాలని, ఇందుకోసం యూనివర్సిటీల్లో హైబ్రీడ్ విధానంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హర్మూజ్ జలసంధిలో 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'..

మొదటిపేజీ తరువాయి – ట్రూత్ సోషల్ వేదికగా ఈ విషయాన్ని ప్రకటించిన ట్రంప్ ఈ వివాదంతో ఏమాత్రం సంబంధం లేని అనేక దేశాల నౌకలు అక్కడ చిక్కుకుపోయాయని పేర్కొన్నారు. వారిని 'అమాయక బాధితులు'గా అభివర్ణించారు. ఆ నౌకల్లోని సిబ్బంది వద్ద ఆహారం, నిత్యావసరాలు అడుగంటుతున్నాయని, ఇది పూర్తిగా మానవతా దృక్పథంతో చేపడుతున్న చర్య అని వివరించారు. ఈ ఆపరేషన్‌కు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) పూర్తి మద్దతు ప్రకటించింది. గైడెడ్-మిసైల్ డిస్ట్రాయర్లు, 100కు పైగా విమానాలు, 15,000 మంది సైనికులు ఇందులో పాల్గొంటారని తెలిపింది. ఇదే సమయంలో, ఈ మానవతా సహాయక చర్యలకు ఎవరైనా అడ్డుతగిలితే తీవ్రంగా స్పందించాల్సి ఉంటుందని ట్రంప్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు, ఇరాన్‌తో తమ ప్రతినిధులు చాలా సానుకూల చర్చలు జరుపుతున్నారని ట్రంప్ పేర్కొనడం గమనార్హం. అయితే, కొన్ని రోజుల క్రితమే ఇరాన్ ప్రతిపాదించిన 14-సూత్రాల శాంతి ప్రణాళికను ట్రంప్ 'ఆమోదయోగ్యం కాదు' అని తోసిపుచ్చారు. తాజా పరిణామాలపై స్పందించిన ఇరాన్, హర్మూజ్ జలసంధిలో అమెరికా జోక్యాన్ని కాల్పుల విరమణ ఉల్లంఘనగా పరిగణిస్తామని హెచ్చరించింది.


## తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం నలుగురి దుర్మరణం

మొదటిపేజీ తరువాయి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోల్‌కతా నుంచి ఓ రోగిని మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగంతో వచ్చిన అంబులెన్స్, అప్పటికే రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో అంబులెన్స్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. మృతులంతా పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ప్రమాదంలో అంబులెన్స్ డ్రైవర్ సహా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు లేదా అతివేగం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రమాదం కారణంగా నిలిచిన ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేశారు.

## నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

మొదటిపేజీ తరువాయి – 3 గంటలకు సచివాలయంలో తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ మీటింగ్‌లో రాష్ట్ర ఆర్థిక వనరులు, నీటి పారుదల ప్రాజెక్టులు, ఉద్యోగుల సమస్యలు ప్రధాన అజెండాగా ఉన్నాయి. ప్రభుత్వం ఆదాయ లీకేజీలను అరికట్టడం, భూముల విలువల సవరణ, రుణాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించనుంది. ఇది రాష్ట్ర అభివృద్ధికి కీలకమని వర్గాలు అంటున్నాయి. రైతులకు సకాలంలో నీరు, ఉద్యోగులకు బకాయిల చెల్లింపు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై ప్రధాన చర్చ జరగనుంది. రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఇతర ఆస్తుల విలువలను సవరించి పెంచడానికి ఆమోదం లభించే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ శాఖ ఇప్పటికే ఈ ప్రక్రియను పూర్తి చేసింది. భూముల విలువల పెంపు వల్ల రిజిస్ట్రేషన్ ఖర్చు పెరగవచ్చు. అయితే రాష్ట్రానికి అదనపు ఆదాయం వచ్చి అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటాయి. అలాగే రుణాల రీస్ట్రక్చరింగ్, ఆదాయ లీకేజీల అరికట్టడం వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. ఇది రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతుంది. అంతేకాకుండా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కింద తుమ్మిడిహెట్టి దగ్గర 150 మీటర్ల ఎత్తు బ్యారేజ్ నిర్మాణం కీలక అంశం. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని మళ్లించడానికి నాలుగు ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలనలో ఉన్నాయి. మహారాష్ట్ర సీఎంతో రేవంత్ రెడ్డి చర్చల తర్వాత ఈ అంశం ముందుకు వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు రూ.14 వేల కోట్ల బకాయిల్లో రూ.8 వేల కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలి. వీటిని 100 రోజుల్లో క్లియర్ చేసే రోడ్‌మ్యాప్ తయారు చేసే అవకాశం ఉంది. పెండింగ్ డీఏ, క్యాష్‌లెస్ మెడికల్ సౌకర్యాలు కూడా చర్చకు వస్తాయి. ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కొత్త ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ బీమా వంటి వాటిపైనా నిర్ణయాలు ఉండొచ్చు.

## తొలినాటి సంద్రాలు



కథాసాహితి భారతీయ భాషలకు అంత అపరిచితమైందేం కాదని ఇంతకుముందోసారి అనుకున్న మాటేగా! మన దేశంలో నాలుగైదు వేల సంవత్సరాలుగా కావ్యేతిహాసాలు, మహాకావ్యాలు, కథాకావ్యాలు, అనగనగా కథలూ, పేదరాశి పెద్దమ్మ కథలూ, పుక్కిట పురాణాల్లాంటి సాహిత్య రూపాలు విస్తృతంగా ఉండేవి. సామాన్య శకానికి పూర్వం 24 వందల సంవత్సరాల కిందట కూడా కథన రూపాలు అస్తిత్వంలో ఉన్నాయంటారు. ఎటొచ్చీ, ఇప్పుడు మనకు తెలిసిన కథానికలు వేరు- ఆనాటి కథనాలు వేరు! సామాన్యశకం తర్వాత సాహిత్య చరిత్రలు అరకొరగానైనా లెక్కతేలిన తర్వాత, తెలుగు కథా కావ్యాకాశంలో, రవ్వల్లా తళుక్కున మెరిసే రచనలూ కొన్ని పుట్టుకొచ్చాయి. తాము తిక్కనకు ప్రత్యక్ష శిష్యులమని చెప్పుకున్న పదమూడో శతాబ్దినాటి మూలఘటిక కేతన, మారన- వారి సమకాలికుడే అయిన మంచన తదితరులు కథాకావ్యాలు రాసిన వారిలో ప్రముఖులు. మరో రెండు శతాబ్దాల నాటివాడైన జక్కన 'విక్రమార్క చరితం' కూడా కథాకావ్యమే. ఆ మాటకొస్తే శ్రీనాథుడి 'శృంగార నైషధం' మొదలుకుని ప్రబంధాలన్నీ కథాకావ్యాలే! అయితే వాటిల్లో కథకు చిన్నపీట వేసి, కవిత్వకళకే పెద్దపీట వేశారు మనవాళ్లు. అటు పడమటి ప్రపంచంలోనూ అదే 'కథ'. పదమూడు, పద్నాలుగు శతాబ్దాల నాటి 'రాబిన్‌హుడ్', 'విలియమ్ టెల్' కథలూ, పదహారో శతాబ్దినాటి దక్షిణ యూరోపియన్ మట్టివాసనలతో గుబాళించే పికారెస్క్యూ కథలూ, తమిళంలో మళైకళ్ళన్ (కొండ దొంగ) కథలూ, తెలుగులో 'ఆకాశరామన్న' కథలూ, హిందీలో 'సుల్తాన్ డాకూ' కథలూ అలాంటి తారలే! ఇక, కాశీమజిలీ కథలు సరేసరే! వాటి గొప్పతనాన్ని గౌరవిస్తూనే ఓ నిష్ఠుర సత్యం చెప్పుకోక తప్పదు. ఆధునిక కథానిక రూపురేఖలు తీర్చిదిద్దడంలో ఈ కథాకావ్యాల పాత్ర దాదాపు శూన్యం. కథానిక వస్తురూపాలూ, శిల్పంలో నగిషీలు మొనతేరడంలో ప్రధానపాత్ర పోషించిన ఇతర ప్రక్రియల విషయానికి వస్తే, నూరేళ్ల కిందట నిర్దిష్ట రూపం తీసుకున్న చిన్నకథ, పెద్దకథ తదితరాలను ప్రస్తావించాల్సి ఉంటుంది. అయితే ఈ సాహిత్య ప్రక్రియల విషయంలో గందరగోళానికి ముఖ్యకారణం నామకరణలో చోటుచేసుకున్న చిందరవందలే. ఉదాహరణకి, చిన్నకథలుగా ప్రసిద్ధమైన కళాఖండాల్లో ఎక్కువ భాగం కథానికలు కావు-'వడ్ల గింజలు', 'మార్గదర్శి', 'బ్రాహ్మణాగ్రహారం' లాంటివైతే పేరుకు మాత్రమే చిన్నకథలు! పందొమ్మిదో శతాబ్ది చివర్లో వచ్చిన 'తెలుగు జనానా', 'హిందూ సుందరి', ఇరవయ్యో శతాబ్ది మొదట్లో వచ్చిన 'ఆంధ్రభారతి' లాంటి పత్రికల్లో అచ్చయిన కథానికలు, కథాకావ్యాలు ఈ క్రమాన్ని పైమెట్టుకు చేర్చాయి! 1947కు ముందే, ఇలాంటివి ఇరవయ్యొక్క పత్రికలు ఉండేవని పరిశోధకులు లెక్క తేల్చారు. ఆ పత్రికలూ, వాటిల్లో వచ్చిన రచనలూ కథానిక ప్రక్రియను తీర్చిదిద్దిన వాచకాల్లాంటివి. అలాంటి పత్రికల్లోనే భండారు అచ్చమాంబ కథలు దాదాపు డజను వరకూ, గురజాడ కథానికలు కనీసం రెండు అచ్చయ్యాయి. 1910లోనే కొమర్రాజు వెంకట లక్ష్మణరావు-క. రామానుజరావు అనే కలం పేరుతో-రాసిన కథానిక 'ఎద్దుల బేరం' కూడా అచ్చయింది. 'ఆంధ్రభారతి'లోనే మాడపాటి హనుమంతరావు రాసిన అనువాద కథానిక 'హృదయశల్యము' 1912లో అచ్చయింది. 'ఆంధ్రుల సాంఘికచరిత్ర'మనే చరిత్రాత్మక చరిత్ర గ్రంథాన్ని రాసిన సురవరం ప్రతాపరెడ్డి 'మొగలాయీ కథలు', 'వింత విడాకులు' లాంటి కథానికలు రాసిన సంగతి చదువుకున్న వారికి చాలామందికి తెలుసు. హిందూ స్త్రీ పునర్వివాహం విషయంలో-చట్టవిరుద్ధం కాని పద్ధతిలో- కమలమ్మ అనే క్లయింట్‌ను ఓ న్యాయవాది ఎలా చమత్కారంగా గట్టెక్కించాడో చెప్పిన కథానిక 'వింతవిడాకులు' స్వయంగా న్యాయవాదయిన ప్రతాపరెడ్డికి చట్టాల అంతరార్థాలకు ఎలా భాష్యం చెప్పాలో బాగా తెలియడంలో వింతేముంది?! 1922లో తాము మొదలుపెట్టిన సాహిత్యపత్రికలో, ఒద్దిరాజు సోదరులు (సీతారామచంద్రరావు, రాఘవరంగారావు) కనీసం మూడు కథానికలు ('రక్తమూల్యము', 'అదృశ్య వ్యక్తి', 'నటి' రాసినట్లు) తెలుస్తోంది. ఎటొచ్చీ, ఈ కథానికలకు అప్పట్లో ఆ 'పేరు' వాడుకలో లేదు! మాటలకు అర్థాలు, ధ్వన్యాశ్రయాలు కావు-అవి భావాలను ఆశ్రయించుకుని ఉంటాయంటారు పెద్దలు. తొలితరం తెలుగు సాహిత్య పత్రికల సంపాదకుల్లో వీరేశలింగం స్ఫూర్తిగా కలంపట్టిన వెంకటశివుడు ఆ కాలంలోనే ఆంగ్లంలో ఎమ్మే చేసి అధ్యాపకుడిగా పనిచేసినవారు. భండారు అచ్చమాంబ కథానికలను తొలిసారి అచ్చువేసి, లోకానికి పరిచయం చేసింది ఆయనే. అచ్చమాంబ తొలి కథలను అచ్చువేసిన మరో పత్రిక 'హిందూ సుందరి'. ఈ పత్రిక విశిష్టత ఏమిటంటే, నలభైయ్యేళ్లు నడిచిన ఈ పత్రిక పేరులోనే ఉన్నట్లుగా పాఠకురాళ్లను ఉద్దేశించి రూపొందింది. దానికి ఎడిటర్లు మొసలికంటి రామాబాయమ్మ-వెంపటి శాంతాబాయమ్మ. చరిత్ర మూలమలుపు తిరిగే ముందు పదిసార్లు ఆలోచిస్తుందేమో కానీ, ఆ తర్వాత దానికి జంకుండదు! అందుకే పులుగుర్త లక్ష్మీనరసమాంబ, వింజమూరి వెంకటరత్నమ్మ, కళ్లేపల్లి వెంకటరమణమ్మ తదితర సంపాదకురాళ్లు ఒకరి వెనుక ఒకరుగా పత్రికా రంగంలోకి ప్రవేశించారు. గృహిణులు అప్పుడప్పుడే కథానికలూ, వ్యాసాలూ చదవటం మొదలుపెట్టిన యువపాఠకుల కోసం ఉద్దేశించిన పత్రికలకు రూపురేఖలు దిద్దిన ఆ తరం రాయసం, కాశీనాథుని, ముట్నూరి, అయ్యంకి, గాడిచర్ల తదితరుల కృషి గురించి పత్రికలకూ-పుస్తకాలకూ ఎక్కి, చరిత్రగా స్థిరపడింది. అయితే, తెలంగాణ ప్రాంతంలో అలాంటి కృషే చేసిన సురవరం, ఒద్దిరాజు, శబ్నవీసు, వట్టికోట, ఆదిరాజు, బుక్కపట్నం, దేవులపల్లి (రామానుజరావు) తదితరుల కృషి ప్రాచుర్యంలోకి రాలేదు. తెలంగాణ వార్తలు 1910కి ముందు వెలువడిన 92 తెలుగు కథానికలను రాసిన తొలితరం కథానికల రచయితల జాడ తీసి పుణ్యం కట్టుకున్న పరిశోధక రచయిత వి.వి.న.మూర్తి. బుద్ధిరాజు ఈశ్వరప్ప పంతులు లాంటి విశిష్టమైన రచయిత పేరు 'దిద్దుబాటలు' వల్లనే వెలుగులోకి వచ్చింది. తెలంగాణ ప్రాంతంలో తెలుగు సాహిత్య ప్రస్థానం తీరుతెన్నులను ప్రభావితం చేయడంలో ఒద్దిరాజు సోదరులు లాంటివాళ్ల కృషిని గ్రంథస్థం చేసినవాళ్లలో ముఖ్యుడు 'కవిలె' సంగిశెట్టి శ్రీనివాస్. ఇకపై, ఈ పరిశోధన పేర్ల తేదీల వేటగా కాకుండా నిలువుకోత విశ్లేషణగా సాగటం ఈనాటి చారిత్రక అవసరం!

# త్వరలో టీచర్లకు కొత్త నిబంధనలు!




**నిజం న్యూస్ హైదరాబాద్:మే 04 :** విద్యార్థులకు నిత్యం సమయపాలనతొ పాటు...క్రమశిక్షణ నేర్పించవలసిన ఉపాధ్యాయులే పాఠ శాలలకు ఆలస్యంగా వస్తున్నారని, తెలు స్తుంది, అందరూ కాకపోయినా ఇలా కొద్ది మంది మాత్రం ప్రతిరోజు ఆలస్యం గానే విధులకు హాజ రవుతున్నట్లు హాజరు గుణంకాలే చెప్తున్నా యి.. ఉద్యోగుల హాజరు విషయంలో ఇకనుండి సీరియస్‌గా ఉంటామని,పాఠశాల విద్యాశాఖ హెచ్చరించింది. లేట్‌గా వస్తే క్యాజువల్ లీవ్స్, ఆర్జిత సెలవు లకు కోత పెడుతామని స్పష్టంచేసింది. పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లోని ఉద్యోగు లంతా ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ ఎఫ్ఆర్ఎస్,ను నమోదుచేయాలని తాజాగా జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నది. నెలవారీ హాజరు లెక్కింపు విషయం లోఎఫ్ఆర్ఎస్‌ను పరి గణనలోకి తీసుకుంటా మని స్పష్టంచేసింది. ఉద్యోగులకు ఏడాది లో 15 సాధారణ సెలవులు సీఎల్స్, 30 ఆర్జిత సెలవులు ఈఎల్స్, ఉంటాయి. విధులకు ఆలస్యంగా వస్తే ముందుగా క్యా జువల్ లీవులకు కోత పెట్టనున్నారు. అయి పోయాక ఈఎల్స్‌లో కోత పెడుతారు. కార్యాలయ సూపరిం టెండెంట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు కార్యాలయ ఎస్టాబ్లి ష్మెంట్ విభాగం అధి కారులు ఉద్యోగుల ఎఫ్ఆర్ఎస్ హాజరు, సెలవుల ఖాతాలను నిర్వహించి అవసర మైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హాజరు వివరాలను ప్రతి నెల 20వ తేదీలోపు అకౌం ట్స్ ఆఫీసర్‌కు నివేదిక సమర్పించాలని సూచించారు.

**నిబంధనల వివరాలు...!**

ఉద్యోగులను ఉద యం 10.40గంటల వరకే అనుమతిస్తారు. ఆ సమయంలోపే ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో లాగిన్‌కావాలి. ఉదయం 10.41 గంటల నుంచి ఉద యం 11. 30 గంటల వరకు వచ్చే వారి విషయంలో అత్యంత కఠినంగా ఉంటారు. నెలలో మూడు రోజులు ఇలా లేట్ వస్తే ఒక క్యాజు వల్ లీవ్ (సీఎల్) కింద పరిగ ణిస్తారు. సీఎల్స్‌ను కట్‌చేస్తారు.ఉద్యోగులు సాయం త్రం ఐదు గంటల తర్వాతే కార్యాలయా లు వదిలివెళ్లాలి. సా యంత్రం 4 గంటల్లోపు కార్యాలయం వదిలి వెళ్తే ఒక పూట ఆఫ్‌డే, క్యాజువల్ లీవ్‌గా పరి గణిస్తారు.. సాయంత్రం 4 -5 గంటల మధ్యలో కార్యాలయం వదిలి వెళ్లినా డుమ్మా కిందే పరిగణిస్తారు. ఇలా వరుసగా మూ డు రోజులు ముందు వెళితే ఒక క్యాజువల్ లీవ్ సీఎల్, గా పరిగణి స్తారు.బయట ఏదైనా శాఖపరమైన పని ఉంటే సంబంధిత అధికారి అనుమతి తప్పనిసరి. లేదంటే డుమ్మా కొట్టినట్టుగానే పరిగణించి సెలవులు, లేదంటే జీతం కట్‌చేస్తారు.

**టీచర్లకూ.. ఇదే నిబంధనలు!**

విద్యాశాఖ డైరెక్టరేట్ లో పనిచేసే బోధనేతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ హాజరు విషయంలో విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులిచ్చింది. అయితే ఇవే నిబంధ నలను టీచర్లకు సైతం వర్తింపజేస్తారనే ప్రచా రం జరుగుతున్నది. రాష్ట్రంలో లక్ష మందికి పైగా టీచర్లు ఉన్నారు. వీరికి సైతం ఎఫ్ఆర్ ఎస్ హాజరును అమలు చేస్తున్నారు. అయితే సెలవులు, జీతానికి కోత పెట్టడం లేదు. కొందరు టీచర్లు అదే పనిగా విధులకు గైర్హాజరవుతున్నారు. ఇటీవలే జోగుళాంబ గద్వాల జిల్లాలో 76 మంది టీచర్లకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. మిగతా జిల్లాల్లోనూ కొందరికి నోటీసులిచ్చారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఇంత వరకు ఆన్‌డ్యూటీ ఇవ్వలేదు. కానీ సంఘాల నాయకుల్లో అత్యధికంగా విధుల కు దూరంగా ఉంటు న్నట్లు ప్రభుత్వం గుర్తించింది, దీనిని సీరియస్‌గా పరిగణిస్తారనే వాద నలు వినిపిస్తున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభంకాగానే ఆలస్యంగా వెళ్లిన టీచర్ల సీఎల్స్, ఈ ఎల్స్‌కు కోత పెట్టబోతు న్నారనే ప్రచారం జోరుగా సాగుతున్నది. చూడాలి మరి!

# ఉచిత చలివేంద్రం ప్రారంభోత్సవం ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్

**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, మే 4 :** ప్రముఖ బీసీ నాయకులు బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యం. తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీష్ గౌడ్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ రఘుపతి రెడ్డి బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. మియాపూర్ న్యూ కాలనీ శివాలయం దేవాలయం ఆర్టిసి బస్ స్టాప్ దగ్గర ముఖ్య కూడలి బస్ స్టాప్ దగ్గరలో ఈరోజు కాంగ్రెస్ నాయకులు బిసి ఉపాధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం స్థాపించడం జరిగింది. ఎండలో మండుటెండలో ప్రజల దాహార్తి తీర్చడానికి ముఖ్యంగా బస్టాండ్ లో ఉన్న ప్రజల కోసం చలివేంద్రమును స్థాపించడం జరిగింది ప్రారంభించడానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ కార్పొరేటర్ రఘుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడుస్తున్నందున ప్రజల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా మనమందరం పనిచేయాలని ఎండాకాలంలో ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో



చలివేంద్రం స్థాపించడం సంతోషించదగ్గ విషయం మంచి పనులు ఎవరు చేసినా దానికి మనం సహకరించాలని కాంగ్రెస్ వాదులను ప్రజానీకానికి కోరడం జరిగింది. అదేవిధంగా జగదీష్ గౌడ్ జైపాల్, రఘుపతి రెడ్డి ,పెద్దలు అనేకమంది కూడా ప్రసంగించి మనది ప్రజా పాలన కాబట్టి ప్రజల కోసం సంక్షేమ దృష్టి పెట్టుకొని తప్పకుండా ప్రజలకు సాయం చేద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ముఖ్య కార్యకర్తలు ముందు ఉండాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా బీసీ కులాల బిసి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రజా పాలనలో వేసవి ఎండాకాలం నీటి ఎద్దడి రావచ్చునని కొన్ని కాలనీలో నీళ్లు సరిగా అందడం లేదని పేదల బస్తీలో ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందించాలని, అన్ని సంక్షేమ పథకాలు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని విద్య వైద్యంలో కూడా దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలు సెలవుల్లో ఆడపిల్లలకు ఇబ్బంది కాకుండా బాత్రూంలు కట్టించడం మిగతా అన్ని కార్యక్రమాలు చేసి ప్రజల మన్నన పొందాలని పేదలకు వైద్య సహాయం అందించాలని కాంగ్రెస్ పార్టీకి విన్నవిస్తూ ప్రజలు కూడా ముందుండి తమ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారుల రాజకీయ నాయకుల దృష్టికి తీసుకొని రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు మహిళా అధ్యక్షురాలు మహిళలు యువకులు బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ యజమాని కుషన్ రెడ్డి, బేరి చంద్రశేఖర్ యాదవ్, బిఎస్ఎన్ కిషోర్ యాదవ్, వాసు ప్రభాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రవీందర్ అనేకమంది కాంగ్రెస్ నాయకులు ప్రజానీకం పాల్గొని చెలివేంద్రం ప్రారంభోత్సవం ను విజయవంతం చేయడం జరిగింది ఇందులో పాల్గొన్న నాయకులకు ముఖ్య కార్యకర్తలకు అందరికీ ముద్దంగుల తిరుపతి శాలువాలతో సన్మానం చేసి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది

# నిర్మాణ రంగ కార్మికుల పిల్లల కోసం దేశంలోనే తొలిసారిగా వర్క్ సైట్ స్కూల్: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

### చిన్నారుల భవిష్యత్తుకు భరోసానివ్వడం మనందరి బాధ్యత: సీఎంసీ కమిషనర్ సృజన

**నిజం న్యూస్ హైదరాబాద్, మే 4 :** నార్సింగిలోని రాజపుష్ప లేబర్ క్యాంప్‌లో వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక 'వర్క్ సైట్ స్కూల్'ను సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, సీఎంసీ కమిషనర్ సృజన కలిసి ప్రారంభించారు. తెలంగాణ విద్యాశాఖ, మున్సిపల్ శాఖ , రాజపుష్ప ప్రాపర్టీస్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిధ రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం వచ్చిన కార్మికుల పిల్లలకు రక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించడమే ఈ పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం. ఈ విద్యా కేంద్రం ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భవిష్యత్తు లభించనుంది. ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ,, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వలస కార్మికుల శ్రమ ఎంతో ఉందని, వారికి రక్షణ కల్పించి భరోసానివ్వాల్సిన బాధ్యత మనపై ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్, అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ శాఖలైన జిహెచ్ఎంసి, రెవెన్యూ, లేబర్ డిపార్ట్మెంట్‌లతో పాటు ప్రైవేట్ సంస్థలు, ఎన్జీవోలు మరియు డెవలపర్లు సమిష్టిగా పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. చిన్నారులు ఈ దేశానికి ఆస్తి అని, వారిలో మంచి విలువలు నింపి, గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశగా ముందుకొచ్చిన రాజపుష్ప ప్రాపర్టీస్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ క్యాంపుల్లో సరైన రక్షణ, మార్గదర్శనం లేని చిన్నారులు పెడదోవ పట్టే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మత్తు పదార్థాలకు బానిసలైన వారి వల్ల ఈ పిల్లలపై అఘాయిత్యాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంగన్వాడీ తరహా కేంద్రాల ద్వారా పిల్లలకు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన నేర్పించి, వారిని నేరాల బారిన పడకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం సైబరాబాద్ లో



100 కు పైగా లేబర్ క్యాంపుల్లో ఉన్న వేలాదిమంది చిన్నారులకు చదువు చెప్పించే బాధ్యతను ప్రతి ఒక్కరూ పంచుకోవాలని కోరారు. ముఖ్యంగా పిల్లలకు వారి మాతృభాషలోనే విద్యాబోధన చేయడం ద్వారా వారు త్వరగా నేర్చుకుంటారని సూచించారు. తక్కువ సమయం లో ఇంత చక్కటి ఆలోచన కు కార్యరూపం కల్పించిన నార్సింగి స్టేషన్ హౌస్ అధికారి హరికృష్ణా రెడ్డి కి సీపీ అభినందనలు తెలిపారు. సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ,, హైదరాబాద్ నగరాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపే క్రమంలో కేవలం రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనే కాకుండా, కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ను కూడా ఒక బాధ్యతగా తీసుకుంటామని సీఎంసీ కమిషనర్ సృజన తెలిపారు. బతుకుతెరువు కోసం వలస వచ్చిన కార్మికుల పిల్లలకు కనీస హక్కులు, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేసిన సైబరాబాద్ సీపీ ని ఆమె అభినందించారు. ఈ పిల్లలకు విలాసవంతమైన జీవితం ఇవ్వలేకపోయినా, ఒక మంచి వాతావరణాన్ని, భద్రతను కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వర్క్ సైట్ స్కూల్ కార్యక్రమం ఒక రోజుకు పరిమితం కాకుండా, ఒక శాశ్వత వ్యవస్థలా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఇందుకోసం సీఎంసీ తరపున కేర్ టేకర్లను ఏర్పాటు చేయడంతో పాటు, పిల్లల వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. వలస కార్మికుల పిల్లలు సురక్షితమైన ప్రదేశంలో పెరుగుతూ, సమాజంపై నమ్మకంతో గొప్ప పౌరులుగా ఎదగాలని, ఈ దిశగా పోలీస్ శాఖతో కలిసి సైబరాబాద్ మున్సిపాలిటీ



పూర్తిస్థాయిలో పనిచేస్తుందని కమిషనర్ సృజన స్పష్టం చేశారు. రాజపుష్ప ఫౌండేషన్ శ్రీమతి పుష్పలీల మాట్లాడుతూ,, ప్రస్తుతం ఈ క్యాంప్ లో జార్ఖండ్, ఒడిశా, యూపీ, అస్సాం వంటి రాష్ట్రాల నుండి వచ్చిన 58 మంది పిల్లల కోసం ప్రత్యేక విద్యా వసతులు కల్పించామన్నారు. వీరి కోసం విద్యాశాఖ నుండి ఒకరు, రాజపుష్ప ప్రాపర్టీస్ తరపున ఒక మహిళా టీచర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దేశంలోనే ఈ తరహాలో ఒక పూర్తిస్థాయి పాఠశాలను వర్క్ సైట్ వద్ద ప్రారంభించడం ఇదే మొదటిసారి కావచ్చునని ఆమె అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఇటువంటి పాఠశాలలను రాజపుష్ప ఫౌండేషన్ తరపున శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసి, కార్మికుల బిడ్డలకు విద్యా ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆమె స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ,, వలస కార్మికుల బిడ్డలందరికీ విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద లేబర్ క్యాంపుల్లోని పిల్లలకు పాఠశాల వసతి కల్పించి, వారు చదువుకునేలా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు విద్యా హక్కు కల్పించే దిశగా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. మధ్యాహ్న భోజన వసతి కూడా అక్షయ పాత్ర ద్వారా అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీసీపీ సుదర్శన్, రాజ పుష్ప ఎండి మహేందర్ రెడ్డి, నార్సింగి ఎస్‌హెచ్ఓ హరికృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్

**నిజం న్యూస్ హైదరాబాద్, మే 4 :** సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ కు వినతి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ఆటౌజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంజి రెడ్డి కడారు సీనియర్ పాత్రికేయులు సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి కిచ్చిన వినతి పత్రం లో కోరారు, గతం లో జిల్లాలకు వెళ్ళే జర్నలిస్టులకు టికెట్ లో మూడవ వంతు చెల్లించే వారని, ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ వెళ్ళేవాళ్ళకు ఉచిత బస్ పాస్ సౌకర్యం ఉండేదని, దీనికి స్వస్తి పలుకుతూ మొత్తం గా రాష్ట్రం లో పయనించడానికి మహాలక్ష్మి పథకం లో భాగంగా డీలక్స్, సూపర్ లక్జరి, లో ఉచితం అమలు చేయాలని వారు కోరారు, ఇప్పుడున్న మూడవ వంతు చెల్లించే టికెట్ విషయం లో సాఫ్ట్వేర్ కొన్ని బస్సుల్లో పనిచేయడం లేదని, కొన్ని బస్సుల్లో ఫిఫ్టీ పర్సెంట్ టికెట్ వస్తుందని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు, ఆలాగే ఇంటర్ స్టేట్స్ వెళ్ళే జర్నలిస్టులకు మూడవ వంతు చెల్లించే సౌకర్యం కల్పించాలన్నారు, ఇప్పుడు జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియ కొనసాగుతుందని , పూర్తి స్థాయి లో అర్హులైన జర్నలిస్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించ తగిన ఆదేశాలు జారీ చేయాలని వారు విన్నవించారు

# ప్రజావాణికి(89)ఫిర్యాదులు






**నిజం న్యూస్ రంగారెడ్డి, మే 4 :** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (89) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ శాఖ 24, ఇతర శాఖలు 65, మొత్తం 89 దరఖాస్తులు అందాయి.**

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభమైన రైతు వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా జనాభా గణన-2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయగణన ఆన్ లైన్ పోర్టల్ (se.census.gov.in) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి ప్రారంభమయిన ఈ స్వీయగణన కార్యక్రమం మే 10 వరకు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేయాలని అన్నారు. స్వీయ గణన లో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా చే జారీ చేయనైనది.

# నూతనంగా నియమితులైన కూకట్పల్లి జోనల్ కమిషనర్ ని కలిసిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్: బండి రమేష్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మే 4 :** కూకట్పల్లి నూతన జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ను ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు .పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి సింగ్ ను రమేష్ అభినందనలు తెలియజేశారు .మయాంక్ నేతృత్వంలో కూకట్పల్లి జోన్ సమస్యల పరిష్కారంలో ముందుంటుందన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా రమేష్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు ,గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్ ,తూము సంతోష్ , లక్ష్మయ్య, నారాయణ ,రంగమోహన్ సాయితులసి ,తదితరులు పాల్గొన్నారు

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి , మే 4 :** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని తారకరామ్ నగర్ కాలనీ కి చెందిన వందన భాయ్ (46) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సత్తార్, ఖలీమ్, సునీల్, అశోక్, దేవదాస్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# ఐదు లక్షలు లంచం అడిగింది




### ఏసీబీకి దొరికాక..

### అమాయకపు మొహం పెట్టింది..!

**నిజం న్యూస్ హైదరాబాద్, మే 4 :** హైదరాబాద్ GHMC లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శ్రీలత ఏసీబీ అధికారులు అడ్డంగా దొరికిపోయింది. ఓ ఇంటి నిర్మాణానికి సంబంధించి.. కియరెన్స్ అనుమతులు ఇచ్చేందుకు భారీగా లంచం డిమాండ్ చేసింది. లక్ష రూపాయలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది.

# కొత్తకుంట వద్ద అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలి.

### సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెలు శ్రీనివాస్.

**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మే 4 :** నిజాంపేట్ సర్కిల్లో పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలనీ, నిజాంపేట్ సర్వే నెంబర్ 233లో అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలని నిజాంపేట్ సర్కిల్ ప్రజావానిలో అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి మాట్లాడుతూ పేద వాడు ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెదురూమ్, రాజీవ్ గృహ కల్ప వద్ద చిన్న తడక వేసుకుంటే మాకు ఇబ్బంది జరుగుతుంది అని అనేక మంది మున్సిపల్ అధికారులకు, హైడ్రా అధికారులకు, రెవిన్యూ అధికారులకు పిర్యాదు కదా మరి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్, ముఖ్యంగా నిజాంపేట్ కొత్తకుంట వద్ద పెద్ద ఎత్తున అక్రమ షెడ్లు వేసుకుంటే ఒక అధికారి కూడా అటు వైపు పోవడం లేదు అని వారు గుర్తు చేశారు. కనుక వెంటనే అటి ప్రాంతాని పరిశీలించి అటి అక్రమ షెడలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నిజాంపేట్ ఇందిరమ్మ కాలని కార్యదర్శి పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



నిజం
దృష్టి తెలుగు న్యూస్
TG/TEL/29/A3731
మంగళవారం 05- 05 - 2026

## తుప్పల్లో దొరుకుతుంది రోగాల తుప్పు వదిలిస్తుంది ఈ తీగ గురించి ఎవ్వరికీ తెలియని నిజాలు




తిప్పతీగను గిలోయ్ అని కూడా పిలుస్తారు. దాని ఔషధ గుణాల కారణంగా ఇటీవల ప్రాచుర్యం పొందింది. ఇది టి హెల్పర్ కణాలు, మాక్రోఫేజ్‌ల సంఖ్యను పెంచి, బి కణాల ద్వారా యాంటీబాడీల ఉత్పత్తిని ప్రేరేపించడం ద్వారా రోగనిరోధక శక్తిని గణనీయంగా బలోపేతం చేస్తుంది. స్థూలకాయం, వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల కలిగే వాపును తగ్గించడంలోనూ సహాయపడుతుంది. ప్రకృతిలో ఎన్నో రకాల సహజ ఔషధ మొక్కలు ఉన్నాయి.. ఇవి ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అలాంటి పవర్‌ఫుల్ ఔషధ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. డైలీ తిప్పతీగ రసం తీసుకుంటే.. చాలా అనారోగ్య సమస్యలు దూరం చేసుకోవచ్చు.. ఇక తిప్పతీగ ప్రత్యేకత ఏంటంటే.. ఆకులు, కాండం, వేర్లు.. అన్ని విలువైనవే.. అందుకే.. ఆరోగ్యానికి సంబంధించిన విషయాలలో తిప్పతీగ ప్రాముఖ్యత ఈ మధ్య కాలంలో చాలా మందికి సుపరిచితమైంది. పల్లెటూళ్ళలో పొలాల గట్ల మీద, పొదలలో విరివిగా కనిపించే ఈ మొక్కను ఆయుర్వేద వైద్య శాస్త్రం ఏనాడో గుర్తించి దాని ఉపయోగాన్ని తెలియజేసింది. అయితే, ఇటీవల పలు రకాల వైరస్ వ్యాప్తి నేపథ్యంలో దీని ఔషధ గుణాలపై ప్రజలకు అవగాహన మరింత పెరిగింది. తిప్పతీగలో ఉన్న శాస్త్రీయ ప్రయోజనాల గురించి ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.

### శాస్త్రీయ ఆవిష్కరణలు, ఫైటోకెమికల్స్

తిప్పతీగలో 35 రకాలకు పైగా ఔషధ గుణాలు కలిగిన ఫైటోకెమికల్స్ ఉన్నాయని గుర్తించారు. వీటిలో ముఖ్యంగా 15 రకాల ఆల్కలాయిడ్స్, ఆరు రకాల గ్లైకోసైడ్స్, ఐదు రకాల డై టర్పినాయిడ్స్, నాలుగు రకాల స్టిరాయిడ్స్, ఐదు రకాల ఆలిఫ్యాటిక్ కాంపౌండ్స్ ఉన్నాయి. ఈ రసాయన సమ్మేళనాలు తిప్పతీగకు అద్భుతమైన ఔషధ లక్షణాలను అందిస్తాయి. 2016 సంవత్సరంలో, లక్నోలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ అండ్ అరోమాటిక్ ప్లాంట్స్ తిప్పతీగపై జరిపిన 170 పరిశోధన పత్రాల సారాంశాన్ని సంగ్రహించి, దాని ప్రయోజనాలను ధృవీకరించింది.

### రోగనిరోధక శక్తిని బలోపేతం చేసే విధానం

తిప్పతీగ ప్రధానంగా రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా శరీరానికి రక్షణను అందిస్తుంది.

**టి హెల్పర్ కణాల పెరుగుదల:** మన శరీరంలోకి వైరస్‌లు లేదా బ్యాక్టీరియాలు ప్రవేశించినప్పుడు వాటిని పసిగట్టే టి హెల్పర్ కణాలు కీలక పాత్ర పోషిస్తాయి. తిప్పతీగ ఈ టి హెల్పర్ కణాల సంఖ్యను గణనీయంగా పెంచుతుంది. ఈ కణజాలం పెరగడం వల్ల శరీరం త్వరగా స్పందించి, వ్యాధికారక క్రిములను గుర్తించి, రక్షణ వ్యవస్థను అప్రమత్తం చేస్తుంది.

**మాక్రోఫేజ్ కణాల పనితీరు మెరుగుదల:** టి హెల్పర్ కణాలు సమాచారం అందించిన వెంటనే, మాక్రోఫేజ్ కణాలు రంగంలోకి దిగుతాయి. ఈ కణాలు రక్తంలో సంచరిస్తూ వైరస్‌లు, బ్యాక్టీరియాలను మింగేస్తాయి. మాక్రోఫేజ్‌లలో ఉండే లైసోజోమ్‌లు అనేవి మింగిన క్రిములను భస్మం చేస్తాయి. తిప్పతీగ ఈ లైసోజోమ్‌ల సంఖ్యను పెంచుతుంది.. తద్వారా వైరస్‌లు, బ్యాక్టీరియాలు త్వరగా నాశనం అవుతాయి.

**యాంటీబాడీల ఉత్పత్తి:** భవిష్యత్తులో అదే వైరస్ లేదా బ్యాక్టీరియా మళ్ళీ శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి యాంటీబాడీలు చాలా అవసరం. తిప్పతీగ బీ కణాలను ఉత్తేజపరుస్తుంది. ఇవి యాంటీబాడీల ఉత్పత్తిని పెంచుతాయి.. తద్వారా దీర్ఘకాలిక రక్షణ లభిస్తుంది.

### వాపు నిరోధక, ఇతర ప్రయోజనాలు

తిప్పతీగ రోగనిరోధక శక్తిని పెంపొందించడమే కాకుండా, శరీర వాపును తగ్గించడంలో కూడా తోడ్పడుతుంది.

**స్థూలకాయంలో వాపు:** స్థూలకాయం ఉన్నవారిలో కొవ్వు కణాలు అధికంగా వాపును కలిగిస్తాయి, ఇది వైరస్ ఇన్ఫెక్షన్ల తీవ్రతను పెంచుతుంది. తిప్పతీగలో అరబినో గలాక్టిన్ అనే రసాయనం ఉంటుంది, ఇది స్థూలకాయం వల్ల కలిగే వాపును తగ్గించి, ఇన్ఫెక్షన్ తీవ్రత పెరగకుండా సహాయపడుతుంది.

**హానికరమైన రసాయనాల నియంత్రణ:** వైరస్ లేదా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు, శరీరం ఇంటర్‌లూకిన్-6 టిఎన్ఎఫ్-ఆల్ఫా వంటి కొన్ని రసాయనాలను అధికంగా విడుదల చేస్తుంది. ఈ రసాయనాలు వాపును పెంచి, ఊపిరితిత్తులు వంటి అవయవాలకు నష్టం కలిగిస్తాయి. తిప్పతీగలో ఉండే రసాయనాలు ఈ హానికరమైన కెమికల్స్‌ను తగ్గించి, శరీరాన్ని వాపు నుంచి త్వరగా కోలుకునేలా చేస్తాయి.

### తిప్పతీగను ఉపయోగించే విధానాలు

**తిప్పతీగను వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు:**

పల్లెటూళ్ళలో లభించే వారికి: తాజా తిప్పతీగ ఆకులను శుభ్రంగా కడిగి ముద్దగా చేసి, కొద్దిగా తేనె కలుపుకుని మింగవచ్చు. లేదా, ఒక లీటరు నీటిలో ఆకులను వేసి, నీరు సగం అయ్యే వరకు మరిగించి, వడకట్టి, తేనె కలుపుకుని కషాయంగా తాగవచ్చు. పట్టణాల్లో లభించే వారికి: పట్టణాల్లో తిప్పతీగ పొడి మార్కెట్‌లో లభిస్తుంది. ఈ పొడిని రెండు విధాలుగా వాడవచ్చు. ఒక స్పూన్ పొడికి కొద్దిగా తేనె కలిపి నేరుగా తినవచ్చు. లేదా, ఒక స్పూన్ పొడిని 100-150 ఎమ్మెల్ నీటిలో వేసి సగం అయ్యే వరకు మరిగించి, వడకట్టి, తేనె కలుపుకుని డికాక్షన్‌గా త్రాగవచ్చు. ఈ విధంగా తిప్పతీగను ఉపయోగించడం ద్వారా శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేయవచ్చని, వైరస్‌లు, బ్యాక్టీరియాలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని శాస్త్రీయంగా నిరూపించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏమైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే. నేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం..

## సమ్మర్‌లో చిన్నారుల రక్షణకు ఏం చేస్తున్నారు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే



ఎండలు క్రమంగా ఊపందుకుంటున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం మనందరిపై ఉన్నప్పటికీ ముఖ్యంగా చిన్న పిల్లలపై ఇది చాలా తీవ్రంగా ఉంటుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే మొటిమలు రావడమే కాకుండా చర్మం కందిపోయే ప్రమాదం ఉంది. మన చిన్నారిని ఎండల తాకిడి నుండి ఎలా కాపాడుకోవాలో చూద్దాం.

### పాటించాల్సిన నియమాలు

వేసవిలో పిల్లలను శుభ్రంగా ఉంచడం మొదటి ప్రాధాన్యత కావాలి. ఇందుకోసం ప్రతిరోజూ స్నానం చేయించడం తప్పనిసరి. ఇలా చేయడం వల్ల వారు ఉత్సాహంగా ఉండటమే కాకుండా వారికి మంచి రిఫ్రెష్ మెంట్ లభిస్తుంది. ప్రతిరోజూ సబ్బు లేదా షాంపూ వాడాల్సిన అవసరం ఉండదు. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పిల్లలకు వేసే దుస్తుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో బిగుతుగా ఉండే దుస్తులు అస్సలు వేయకూడదు. వేసవిలో పిల్లలకు తగినంత నీరు లేదా ద్రవ పదార్థాలు అందేలా చూడాలి. మీ చిన్నారి ఆరోగ్యం పట్ల మీరు తీసుకునే శ్రద్ధ వారి భవిష్యత్తుకు పునాది అని గుర్తించాలి.

## క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు పునర్సమీక్షించాలి:కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి వెల్లడి

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం జాతీయస్థాయిలో మా పోరాటం!

ఎమ్మిగనూరు లో జరిగిన దళిత క్రైస్తవుల సదస్సుకు భారీగా తరలివచ్చిన ప్రజలు

ఫోటో: మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి

ఫోటో: సంఘీభావం తెలుపుతున్న దళిత నేతలు

ఫోటో: హాజరైన సంఘ నాయకులు




**నిజం న్యూస్ ఎమ్మిగనూరు: మే 4 :** క్రైస్తవ మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని, ఎస్సీ హోదా కోల్పోతారని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ఈ తీర్పును పునర్విచారణకు రాజ్యాంగ బెంచ్ కు పంపాలని, క్రైస్తవులుగా ఉన్న దళితులను ఎస్సీలు గానే కొనసాగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలో రాజేశ్వరి హోటల్ ఫంక్షన్ హాల్ నందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవసహాయం అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఆనంద్ బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు కర్నూలు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ కోరిశెట్టి మాల మధు బాబు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, సిఐటియు ఎమ్మిగనూరు ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు సి. గోవిందు,ఎరుకల హక్కుల పోరాట సమితి, ఉపాధ్యాయులు ఎరుకుల కృష్ణ, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం (ఏపి డీకేఎస్) కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కరుణాకర్ తదితరులు ప్రజలను ఉద్దేశించి సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన వారు మతం మారినంత మాత్రాన వారి సామాజిక పరిస్థితులు, హోదా ఎక్కడ మారలేదని, హోదా గౌరవం కూడా ఎక్కడ పెరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీలకు మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,25 లు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. దళితులకు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగడానికి, కల్పించడానికి జాతీయ స్థాయిలో కెవిపిఎస్ కలిసి వచ్చే వ్యక్తులతోనూ, శక్తులతోనూ పోరాటం కొనసాగిస్తుందని భరోసా ను ఇచ్చారు. మతం మారిన అగ్రకులాలకు పేదరికం పేరుతో ఈ.డబ్ల్యూ.ఎస్. ద్వారా 10 శాతం రిజర్వేషన్లు పొందుతున్నప్పుడు, క్రైస్తవ మతం మారిన దళితులు రిజర్వేషన్లు ఎందుకు పొందరాదని ఆవేదన వ్యక్తం చేశారు. 1956లో సిక్కు మతంలోని దళితులకు, 1990 లో బౌద్ధమతంలోని దళితులకు ఎస్సీ హోదా కల్పించినప్పుడు క్రైస్తవ మతంలోని దళితులు మాత్రం ఏ పాపం చేశారని మండిపడ్డారు. ఎస్టీ కులాలు క్రైస్తవ మతం మార్చుకుంటే ఎస్టీలు గానే కొనసాగుతున్నప్పుడు, అగ్రకులాలు క్రైస్తవ మతం మార్చుకుంటే అగ్రకులాలు గానే చలామణి అవు తున్నప్పుడు, క్రైస్తవ మతం మారిన దళితులు మాత్రం ఎందుకు దళితులుగా ఉండరాదని ప్రశ్నించారు. దళితుల మత స్వాతంత్ర్య హక్కును హరించి వేస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మతం మారిన దళితులకు రక్షణ కల్పించాలని, దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సీ హోదా కోసం నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సాక్షిగా నినదిస్తూ... వేదికపై నేతలంతా చేతులెత్తి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల అసోసియేషన్ నాయకులు రెవ.యోహాను, రెవ. వీరేశ్, రెవ.ఎలీషా, రెవ.జాన్ సామే లు, రెవ.ఆశేర్ భూషణం, రెవ. జీవన్ బాబు, రెవ.యోహో షువ,జిల్లా ఉపాధ్యక్షులు గంజ హళ్ళి మహాదేవ్ మాదిగ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగప్ప, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి యస్. రాజు, మహిళా నాయకురాలు ఇ లాది జయమ్మ, కెవిపియస్ నాయకులు సప్పోగు తిమ్మన్న, సుమాల అంతోని, సుమాల రాజు, మాల రాజా రమేష్, కోటేకల్ చిన్నప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాల హర్వి దావీదు, ఆర్ అండ్ బి సూపర్ వైజర్ ప్రభు కుమార్, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్ తదితరులు పాల్గొన్నారు

## పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు.. ఇలా చేసి తింటే రుచికి ఇంటిల్లిపాది ఫిదా









పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు పిల్లలకు బలాన్ని ఇస్తాయి. కాబట్టి, మీరు కూడా మీ ఇంట్లో ఈ స్వీట్ రెసిపీని ట్రై చేసి వారికి రోజుకొకటి పెట్టండి ఎంతో ఇష్టంగా తింటారు. ఎలా చేయాలో ఇక్కడ చదివి తెలుసుకుందాం.. కావాల్సిన పదార్థాలు: ఒక కప్పు అటుకులు, ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుము అర కప్పు బెల్లం తురుము, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి , ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి , 10 జీడిపప్పు, 10 కిస్మిస్ లు తీసుకోవాలి. కావాల్సిన పదార్థాలు: ఒక కప్పు అటుకులు, ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుము అర కప్పు బెల్లం తురుము, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి , ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి , 10 జీడిపప్పు, 10 కిస్మిస్ లు తీసుకోవాలి.

1 / 5



మీరు ముందుగా ఒక కప్పు అటుకులను తీసుకుని పాన్‌లో వేసి మీడియం మంటపై బాగా వేయించాలి. అది చల్లారిన తర్వాత మిక్సీలో వేసి వాటిని పొడిలాగా చేసుకోవాలి. ఇక ఇప్పుడు అదే పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి 10 జీడిపప్పు, కిస్మిస్ కూడా వేయించాలి. మీరు ముందుగా ఒక కప్పు అటుకులను తీసుకుని పాన్‌లో వేసి మీడియం మంటపై బాగా వేయించాలి. అది చల్లారిన తర్వాత మిక్సీలో వేసి వాటిని పొడిలాగా చేసుకోవాలి. ఇక ఇప్పుడు అదే పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి 10 జీడిపప్పు, కిస్మిస్ కూడా వేయించాలి.

2 / 5

ఇక ఇప్పుడు బెల్లం తురుమును తీసుకుని దానిలో బాగా కరిగించి పాకంలాగా చేసుకుని దీనిలో ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుమును వేసి గరిటెతో కానీ చేతితో కానీ బాగా కలపి పక్కన పెట్టుకోవాలి. ఇక ఇప్పుడు బెల్లం తురుమును తీసుకుని దానిలో బాగా కరిగించి పాకంలాగా చేసుకుని దీనిలో ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుమును వేసి గరిటెతో కానీ చేతితో కానీ బాగా కలపి పక్కన పెట్టుకోవాలి.

3 / 5

ఆ తరువాత చివర్లో ఒక కప్పు అటుకుల పొడి వేసి దీనిలో మిక్స్ అయ్యేలా కలపాలి. ఆ తర్వాత యాలకుల పొడి, జీడిపప్పు, 10 కిస్మిస్ వేసి కలిపి దించేయాలి. ఇది వేడిగా ఉన్నప్పుడే చేతులతో చిన్న చిన్న ఉండలుగా చేసుకుని ప్లేట్ లో పెట్టుకోవాలి. ఆ తరువాత చివర్లో ఒక కప్పు అటుకుల పొడి వేసి దీనిలో మిక్స్ అయ్యేలా కలపాలి. ఆ తర్వాత యాలకుల పొడి, జీడిపప్పు, 10 కిస్మిస్ వేసి కలిపి దించేయాలి. ఇది వేడిగా ఉన్నప్పుడే చేతులతో చిన్న చిన్న ఉండలుగా చేసుకుని ప్లేట్ లో పెట్టుకోవాలి.

4 / 5

అంతే, వేడి వేడి పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు రెడీ. ఇవి పిల్లలకు బలాన్ని ఇస్తుంది. కాబట్టి, ఈ రెసిపీని ఇంట్లో ట్రై చేసి పెట్టి వారికి రోజుకొకటి పెట్టండి. ఎంతో ఇష్టంగా తింటారు. అంతే, వేడి వేడి పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు రెడీ. ఇవి పిల్లలకు బలాన్ని ఇస్తుంది. కాబట్టి, ఈ రెసిపీని ఇంట్లో ట్రై చేసి పెట్టి వారికి రోజుకొకటి పెట్టండి. ఎంతో ఇష్టంగా తింటారు.

## బ్లాక్ కాఫీతో కేలరీలు మంచులా కరిగిపోవాలా గ్రీన్ టీ వర్సెస్ బ్లాక్ కాఫీ ఏది బెస్ట్




నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత పెరిగింది. బరువు తగ్గడం కోసం డైట్ చేసేవారు, జిమ్‌కు వెళ్లేవారు ఎక్కువగా 'గ్రీన్ టీ' లేదా 'బ్లాక్ కాఫీ'ని ఆశ్రయిస్తుంటారు. ఈ రెండూ కూడా తక్కువ కేలరీలు కలిగి ఉండి, శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి. కానీ, మీ శరీరతత్వానికి ఏది సరిపోతుంది? వేగంగా కొవ్వును కరిగించే సత్తా దేనికి ఉంది? అనే సందేహాలకు సమాధానం ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి రక్షణగా నిలిస్తే, బ్లాక్ కాఫీలోని కెఫీన్ తక్షణ శక్తిని అందిస్తుంది. ఒకటి పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును నిదానంగా కరిగిస్తే, మరొకటి వ్యాయామం చేసే సమయంలో మీ శారీరక సామర్థ్యాన్ని పెంచుతుంది. ఆకలిని నియంత్రించడంలో, కేలరీలను దహించడంలో ఈ రెండింటి మధ్య ఉన్న పోరాటంలో విజేత ఎవరు వైద్య నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం.

**1. గ్రీన్ టీ**

ముఖ్య పదార్థం: ఇందులో జు+జ+ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది వ్యాయామం చేసేటప్పుడు కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది.

కెఫీన్: ఇందులో కెఫీన్ తక్కువగా ఉండటం వల్ల గుండెపై ఒత్తిడి పడదు. ఎసిడిటీ సమస్య ఉన్నవారికి ఇది ఉత్తమ ఎంపిక.

ప్రయోజనం: ఇది నిదానంగా కానీ, దీర్ఘకాలికంగా బరువు తగ్గడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి తోడ్పడుతుంది.

**2. బ్లాక్ కాఫీ**

ముఖ్య పదార్థం: ఇందులో కెఫీన్ అధికంగా ఉంటుంది. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపించి, మెటబాలిజంను 3-11% వరకు వేగవంతం చేస్తుంది.

**శక్తి ప్రదాత:** వ్యాయామానికి ముందు బ్లాక్ కాఫీ తాగడం వల్ల శక్తి స్థాయిలు పెరిగి, ఎక్కువ సేపు వర్కౌట్ చేసే సామర్థ్యం వస్తుంది.

ఆకలి నియంత్రణ: ఇది ఆకలిని కలిగించే హార్మోన్లను తాత్కాలికంగా అణచివేస్తుంది, దీనివల్ల తక్కువ ఆహారం తీసుకుంటారు.

ఏది ఎంచుకోవాలి మీరు వేగంగా కేలరీలను దహించాలనుకుంటే: బ్లాక్ కాఫీ ఉత్తమం. ఇది విశ్రాంతి సమయంలో కూడా ఎక్కువ కేలరీలను ఖర్చు చేసేలా చేస్తుంది.

**మీకు ఎసిడిటీ లేదా నిద్రలేమి సమస్యలు ఉంటే:** గ్రీన్ టీ సురక్షితమైన మార్గం. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో కూడా మేలు చేస్తుంది. ఏది తాగినా పరిమితంగా తీసుకోవడం ముఖ్యం. బ్లాక్ కాఫీని మరీ రాత్రిపూట తాగడం వల్ల నిద్రకు భంగం కలగవచ్చు. మీ జీవనశైలికి మరియు మీ శరీర అవసరాలకు అనుగుణంగా సరైన పానీయాన్ని ఎంచుకుని, క్రమబద్ధమైన వ్యాయామంతో మీ ఫిట్‌నెస్ లక్ష్యాలను చేరుకోండి. ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు.